స్థాపితం : 1930

LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

షైన్

సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల

ప్రత్యేక ప్రత్యేకతలు

- పూర్తిగా/పాక్షికంగా కదులుతున్న పళ్ళతో బాధపడుతున్న వారికి అత్యాధునిక పద్ధతిలో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట.
- ఇంప్లాంటేషన్.
- ఎత్తుపళ్ళు, వంకరపళ్ళు సరిచేసే చికిత్స.
- రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్.

డా॥ SK. మహమ్మద్ ఆలి

కాస్మెటిక్ డెంటల్ సర్జన్

16-1064, పోలీస్ వెంకటరామ స్ట్రీట్, పొగతోట, నెల్లూరు -524 001.

ఫోన్ : 0861 - 2340032

# జమీన్‌రైతు

సంపుటి : 80 సంచిక : 4 23-1-2009 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

కేర్

సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మరియు రిటైర్డ్ ఉద్యోగుల ట్రీట్‌మెంట్‌కు అయ్యే ఖర్చును తిరిగి పొందే (రీయింబర్స్‌మెంట్) సదుపాయం కలదు.

డా॥ ఆయూరు స్వరూప్‌కుమార్‌రెడ్డి, MDS,
Asst. Professor Endodontics

పొగతోట, నెల్లూరు - ఫోన్ : 2303300

# అధిష్టానాన్ని అదరగొట్టాడు!

**" తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోరుతూ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఒక తీర్మానం చేయమని ఢిల్లీలోని పార్టీ కోర్ కమిటీ కోరగానే వైఎస్‌కు మండింది. వెంటనే ఆయన మీరు చెప్పినట్లు చేస్తాను. అయితే రేపటి ఎన్నికల్లో గెలుపు, ఓటముల బాధ్యత నా మీద పెట్టవద్దు. ఒత్తిడి చేస్తే పదవి నుంచి తప్పుకొంటాననే సరికి కోర్ కమిటీ సభ్యులు భయపడి సోనియా దగ్గరకు పరుగెత్తారట"**

తెలంగాణావాదాన్ని తుత్తునియలు చేయడంలో ఘన విజయం సాధించాడు వైఎస్ రాజశేఖరరెడ్డి. తెలంగాణా సీనియర్ల గోల తట్టుకోలేక, వైఎస్‌ను అదిపనిగా ఢిల్లీకి పిలిపించిన సోనియాగాంధీ, ఆ తప్పు ఎందుకు చేశానా అని మనసులోనే కుమిలిపోయే పరిస్థితికి కల్పించాడు. కాంగ్రెస్ చరిత్రలో ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి అధిష్టానాన్ని ఇంతగా అదరగొట్టి, విజయ గర్వంతో వెనుదిరిగి వెళ్లడం అబ్బురమైన విషయం.

తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం అనే ప్రచారం జరిగితే, తాము ఎన్నికలలో పోటీ చేయలేమని పిసిసి అధ్యక్షుడి నాయకత్వంలో తెలంగాణా సీనియర్లు ఢిల్లీ పెద్దల వద్ద నెత్తీ నోరు బాదుకొని, మొరపెట్టుకొన్నారు. వారి గోల పడలేక, వైఎస్‌ను అత్యవసరంగా పిలిపించింది సోనియాగాంధీ. ఆమె చూపిన చొరవ చూసి, తెలంగాణావాదులు మహా సంతోషపడిపోయారు. ఈసారి ముఖ్యమంత్రి తప్పించుకోలేడని, తమ చిరకాల వాంఛితం నెరవేరబోతుందని ఆశపడ్డారు. పిసిసి అధ్యక్షుడి సంగతి చెప్పనే అవసరం లేదు. గాలిలో తేలిపోతున్నట్లు కనిపించారాయన.

కానీ ఢిల్లీ వెళ్లగానే కథ అడ్డం తిరిగింది. ప్రణబ్ ముఖర్జీ ఇంట్లో జరిగిన కోర్ కమిటీ సమావేశానికి వైఎస్, డిఎస్‌లు ఇద్దరూ హాజరైనారు. ఎకె ఆంటోని, అహ్మద్ పటేల్ వంటి అధిష్టాన పెద్దలు హాజరైనారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోరుతూ ఫిబ్రవరి 5తేది నుంచి ప్రారంభం కాబోతున్న అసెంబ్లీ సమావేశాలలో, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోరుతూ ఒక తీర్మానం చేస్తే బాగుంటుందని ప్రణబ్ ముఖర్జీ చెప్పాడట. అప్పటివరకు వారు చెప్పేదంతా మౌనంగా వింటూ వుండిపోయిన ముఖ్యమంత్రి, అసెంబ్లీ సమావేశం అనగానే అడ్డం తిరిగాడు. రేపటి ఎన్నికలలో పార్టీని ఎట్లా గెలిపించాలో నాకు తెలుసు, నా దగ్గర అందుకు



తగిన వ్యూహం, వసతులు, యంత్రాంగం సిద్ధంగా వుంది. తెలంగాణా ఇస్తామని చెప్పకుండా, టిఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకోకుండా కనీసం 30 ఎమ్పీ స్థానాలు గెలిపించి ఇస్తాను. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తాను. ఆ నమ్మకం నాకు వుంది. వివిధ సర్వే నివేదికలు ఆ నమ్మకాన్ని పెంచుతున్నాయి. అట్లా కాదు, తెలంగాణాపై నిర్ణయం ప్రకటించాలి, టిఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకోవాలి అంటే, మీ ఇష్టం. మీరు చెప్పినట్లు వింటాను, చేస్తాను; కానీ ఎన్నికలలో గెలుపు ఓటములకు నా మీద బాధ్యత పెట్టవద్దు... అని ఖండితంగా చెప్పాడట ముఖ్యమంత్రి. ఒక దశలో మీరు మరీ గట్టిగా ఒత్తిడి చేస్తే, నేను పదవి నుంచి తప్పుకొంటాను, మీకు నచ్చిన వారితో ఎన్నికలు జరిపించుకోండని నిష్టూరంగా మాట్లాడాడట.

వార్నింగ్ ఇచ్చే రీతిలో సాగిన ముఖ్యమంత్రి మాటల ధోరణి చూసి కోర్ కమిటీ నేతలు భయపడిపోయారు. వారికి గతంలో ఎప్పుడూ అనుభవం లేని పరిస్థితి అది. వైఎస్‌కు బదులు చెప్పలేని స్థితిలో, సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించి, ఇక మా వల్ల కాదని సోనియాగాంధీకి తేల్చి చెప్పేశారు. సోనియాకు అసలే మ్రింగుడు పడని విషయం ఇది.

ఢిల్లీలో మళ్లీ యుపిఎ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే, ఆంధ్ర నుంచి పెద్దసంఖ్యలో ఎమ్పీలు గెలవడం తప్పనిసరి. పైపెచ్చు దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ దారుణంగా దెబ్బతిని పోతున్నది. తమిళనాడులో ఎప్పుడో జీవచ్ఛవమైపోయింది. కేరళలో అచ్చా బొమ్మా పరిస్థితి. ఒకసారి వారు ఒకసారి వీరు. సాంప్రదాయకంగా కాంగ్రెస్‌కు బలంగా వుండే రాష్ట్రాలు కర్నాటక, ఆంధ్రాలు మాత్రమే. అందులో కర్నాటక బిజెపి చేతికి పోయింది. ఇక మిగిలింది ఆంధ్ర మాత్రమే. అక్కడ కూడా కాంగ్రెస్ మట్టి

తరువాయి 14వ పేజీలో

## అయ్యో పాపం... డిఎస్!

పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్‌ను చూస్తే ఎవరికైనా జాలి కలుగుతుంది. ఎఆర్ అమోస్, పాల్వాయి గోవర్ధనరెడ్డి వంటి తెలంగాణావాదుల మాటలు



నమ్మి సోనియా దగ్గర వైఎస్‌తో తెలంగాణా పంచాయితీ పెట్టించాడు. అక్కడ వైఎస్ అధిష్టానానికి వార్నింగ్ ఇచ్చి తన మాట చెల్లించుకొనే పరిస్థితి వస్తే తనను వెనకనుంచి ముందుకు నెట్టి వారిలో ఒక్కరూ సహాయానికి రాలేదు. వీరంతా సోనియాగాంధీని కలిసినా, తెలంగాణా గురించి మాట మాత్రం మాట్లాడలేదు. తమకు శాసనమండలి టిక్కెట్లు ఇవ్వమని ప్రాధేయపడి తిరిగి వచ్చేశారు. అండగా వుంటానని నమ్మబలికిన జైపాల్‌రెడ్డి, అయిపు లేడు. కోర్ కమిటీ సమావేశం నుంచి తెల్లముఖం వేసుకొని అవమానంతో బయటకు రావలసి వచ్చింది.

హైదరాబాద్‌లో కూడా పరిస్థితి సుఖంగా లేదు. శాసనమండలి ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికలో తనను ఎవరూ పట్టించుకోక పోవడం డిఎస్‌ను కలత పెడ్తున్నది. గతంలో పిసిసి అధ్యక్షుడిగా వుండిన కె.కేశవరావు మాయ చేసి ఆరేడుగురికి టిక్కెట్లు ఇప్పించుకోగలిగాడు. కాని ఇప్పుడు మాత్రం ఒకటి

తరువాయి 14వ పేజీలో

• మధుమేహమా... అయితే ఏంటి?

## డయాబెటిస్‌లో ఆరోగ్యం - అధికపీచు పదార్థంతో సాధ్యం

విధ ఆహారపదార్థాలలో (పండ్లు, కాయగూరలు, పప్పుధాన్యాలు) ఉండే పీచు పదార్థమును ఫైబర్ అంటారు. ఇది జీర్ణ వ్యవస్థలో జీర్ణం కాకుండానే బయటకు పోతుంది. జెరిటిన్-డిలో ఫైబర్ పుష్కలంగా ఉంది.

ఫైబర్ కడుపునిండునట్లు చేసి ఆకలిని తగ్గిస్తుంది. ఫైబర్ రక్తంలోని గ్లూకోజ్ శాతాన్ని తగ్గిస్తుంది. ఆహారంలో అధిక ఫైబర్ (జెరిటిన్-డి) తీసుకోవడం వల్ల రక్తంలోని గ్లూకోజ్ 12% తగ్గుతుంది. అంతేకాక చెడు కొలెస్ట్రాల్ 10% తగ్గుతుంది. షుగర్‌వ్యాధి ఉన్న వారిలో ఆహారం అరుగుదల, ప్రేగు కదలికలు ఎంతగానో ఇబ్బంది పెడుతాయి. జెరిటిన్-డిలోని అధిక ఫైబర్ ప్రేగు కదలికలను క్రమబద్ధం చేస్తుంది. మలబద్ధకం లాంటి సమస్యలను దూరంగా ఉంచుతుంది. జెరిటిన్-డిలోని సోయాప్రొటీన్ రక్తంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గ్లూకోసమిన్ కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. మిథైల్ కోబాల్ అమీన్ నరాలను పెంపొందిస్తుంది. అంతేకాక జెరిటిన్-డిలో విటమిన్స్ మరియు మినరల్స్ పుష్కలంగా




వున్నాయి. ప్రతిరోజు మన ఆహారంలో పైన పేర్కొనబడిన విధంగా వివిధ పోషకాహారాలు తీసుకోవడం సాధ్యం కాకపోవచ్చు. కనుక

**డాక్టర్ సలహా మేరకు మందులు వాడుతూ, వ్యాయామం చేస్తూ కాఫీ / టీలకు బదులుగా రోజులో కనీసం ఒక్కసారి 'జెరిటిన్-డి'ని తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా వుంటారు.**

మరెన్నో మేలు చేసే మంచి విషయాలు మరొక శీర్షికలో తెలుకుందాం. 'జెరిటిన్-డి' అన్ని ప్రముఖ ఫ్యాన్సీ/మెడికల్ షాపులలో దొరుకుతుంది.

**ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్:**

**నెల్లూరు** : సాయిరాం మెడికల్ ఏజన్సీస్ / ఐశ్వర్య ఎంటర్‌ప్రైజస్, ఫోన్: 2328141 / 92900 37306.

**ఒంగోలు** : ఎస్.కె.పి. - 98499 84982.

**గుంటూరు**: కృష్ణా మెడికల్ - 99497 13145.

**విజయవాడ** : రామా మెడికల్స్ - 98499 84981.

ADVT

# కావలిలో కుక్కల బెడద

కావలి పట్టణంలో వీధికుక్కల బెడద ఎక్కువగా వుండడంతో ప్రజలు హడలిపోతున్నారు. గత మూడేళ్లుగా మునిసిపాలిటీ కుక్కలను నిర్మూలించేందుకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడంతో పట్టణమంతా ఎక్కడ చూసినా కుక్కలు స్వైరవిహారం చేస్తూ

### పట్టించుకోని మునిసిపాలిటి

ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. దారినపోయే వారిపైన, వాహన చోదకులపైనా దాడిచేసి కరుస్తూ భయోత్పాతం సృష్టిస్తుండడంతో కావలి పట్టణవాసులు హడలి పోతున్నారు. వీధికుక్కల వల్ల పలువురు ర్యాబిస్‌వ్యాధి బారిన పడుతున్నా పాలకులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు బ్లూ క్రాస్ సంస్థలు లాంటివి న్యాయస్థానాలను ఆశ్రయిస్తుండడంతో వీధి కుక్కలను నిర్మూలించేందుకు మునిసిపాలిటీ అధి

తొరవ 14వ పేజీలో



ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నెల్లూరు నర్తకి సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు. రమేష్‌రెడ్డి, నైటి నాయుడు, బీద రవిచంద్ర, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.

# బ్లాక్‌లో రేషన్‌కార్డులు

పేదలకోసం అందజేసిన తెల్ల కార్డులు వెంకటగిరి పట్టణంలో 500 రూపాయల ధర పలుకుతున్నది. చౌక దుకాణాల్లో బియ్యం, కిరోసిన్ తెచ్చుకోవడానికే కాకుండా ఆరోగ్యశ్రీ పథకానికి ఈ కార్డు ముఖ్యమైనది కావడంతో దీనికి ప్రాధాన్యత ఏర్పడింది.

### వెంకటగిరి రెవిన్యూ లీలలు

గతంలో వున్న దానికంటే వార్షిక ఆదాయం 70 వేల రూపాయలకు పెంచడంతో పలువురికి తెల్లకార్డు పొందే అర్హత లభించింది. అర్హులైన పేదలకంటే ధనవంతులు సైతం తెల్లకార్డు పొందేందుకు ఎగబడుతున్నారు. అధికారపార్టీ నాయకుల ఆశీస్సులు, దళారులు, వీఆర్‌ఓలు, ఛోటా నేతలు ఏకమై పట్టణంలో తెల్లకార్డు ఇచ్చేందుకు అధికమొత్తంలో డబ్బులు గుంజుతుండడంతో పేదలు అల్లాడిపోతున్నారు. డిపిఎల్ కేంద్రాలలో కూడా

తొరవ 14వ పేజీలో

# సోమశిల దక్షిణకాలువ వున్నా సాగుచేయలేరు!

చెంతనే జలాలున్నా భూములకు నీరందక అవస్థలు పడుతున్నారు కలువాయి దళితవాడ ప్రజలు. సోమశిల జలాశయం దక్షిణ కాలువ ప్రక్కనే వున్న వీరి భూములకు నీరందడం లేదు. వీరికి కుమ్మరిపల్లె వద్ద వున్న భూములను ప్రభుత్వం పంచి ఇచ్చింది. ఆ పొలాలకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం దక్షిణ కాలువకు చెందిన 1ఎల్ బ్రాంచి కాలువ నుంచి మైనర్ కాలువను త్రవ్వించింది. అయితే ఈ కాలువను నిర్మించి నాలుగేళ్లు గడుస్తున్నా నేటికి చుక్కనీరు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాలువ నిర్మాణంలో లోపమే తమ

### కలువాయి దళిత రైతుల కష్టాలు

పాలిట శాపమైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1ఎల్ బ్రాంచి కాలువ లోలెవల్లో వుండగా, మైనర్ కాలువ హైలెవల్లో వుంది. దీంతో 1ఎల్ బ్రాంచి కాలువ గుండా వెళ్తున్న సాగునీరంతా దిగువ ప్రాంతాలకు వెళ్లిపోతున్నదని రైతులు బావురుమంటున్నారు.

### ఇఓ నిర్వాకం

రాజకీయ ఒత్తిళ్ల కారణంగా హైకోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఇఓ వ్యవహార శైలి వివాదాస్పదంగా మారింది. విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలో గల రామలింగేశ్వరస్వామి ఆలయానికి మనుబోలు మండలం కాగితాలవూరులో 20.65 ఎకరాల మాగాణి, 64 ఎకరాల మెట్టభూమి వున్నాయి. నవంబర్ 1, 2008 సంవత్సరం నుంచి రైతు

తొరవ 14వ పేజీలో



జాతీయస్థాయిలో అంబేద్కర్ అవార్డు పొందిన నెల్లూరీయుడు వి.అరుణాచలం దంపతులను ఆత్మకూరులో సన్మానిస్తున్న ఆయన అభిమానులు.



పాడి పరిశ్రమలో గణనీయ ఫలితాలు సాధించినందుకుగాను నరసింహకొండ రైతు నాయుడు దశరథరామిరెడ్డిని సన్మానిస్తున్న జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఇన్‌ఛార్జి కలెక్టర్ రాజేంద్రప్రసాద్.

# గూడూరు గబ్బు... గబ్బు!

గూడూరు పట్టణంలో పారిశుద్ధ్యం పాతరేసింది. ఎక్కడ చూసినా చెత్తా చెదారాలు, దోమల బెడదతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. మునిసిపల్ అధికారులు పారిశుద్ధ్యం గురించి పట్టించుకోకపోవడంతో ఎక్కడి మురుగు అక్కడ పేరుకొని దుర్గంధం వెదజల్లుతోంది. వీటి కారణంగా పలువురు ప్రజలు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర ప్రాణాంతక వ్యాధుల బారినపడుతున్నారు. నాలుగురోజుల క్రిందట రెండవ పట్టణ పరిధిలోగల దిగువ వీరారెడ్డిపల్లెలో మూడేళ్ల పాప డెంగ్యూ వ్యాధితో మరణించింది. రోజురోజుకు విజృంభిస్తున్న అంటురోగాలు, ప్రాణాంతక వ్యాధుల కారణంగా ప్రజలు హడలిపోతున్నా

### పేరుకపోయిన చెత్తా చెదారం

పట్టణంలోని పారిశుద్ధ్య పరిస్థితిని మెరుగుపరచేందుకు అధికారులు, పాలకులు చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు ఆగ్రహిస్తున్నారు. మరోవైపు దోమల కారణంగా కంటి మీద కునుకు వుండడంలేదని, ఫాగింగ్ చేయకపోవడంతో అవి ఎక్కువవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# హుషారుగా ఎడ్లబండ్ల పోటీలు!

కోవూరులో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జరిగిన ఎడ్లబండి పోటీలు హుషారెక్కించాయి. ప్రతి ఏటా ఈ పందాలు నిర్వహించడం ఆనవాయితీ. దీనిలో భాగంగానే ఈ సంవత్సరం సంక్రాంతి రోజు కోవూరు పట్టణ సమీపంలోని కొత్తూరు నుంచి యల్లాయపాళెం వెళ్లే రోడ్డులో ఈ పందాలు నిర్వహించారు. మొత్తం 20 ఎడ్లబండ్లు ఈ పోటీలలో పాల్గొనగా కోవూరు పట్టణానికి చెందిన కర్లగుంట ప్రభాకర్ ఎడ్లబండి 7.56 నిమిషాలలో రెండు కిలోమీటర్ల దూరాన్ని చేరుకొని ప్రథమస్థానంలో నిలిచింది. కట్టకింద చెర్లోపాళానికి చెందిన నాశిన శీనయ్య ద్వితీయ స్థానాన్ని అల్లూరు మండలం సౌత్‌మోపూరుకు

### కోవూరులో సంక్రాంతి కళ

చెందిన వి.కృష్ణయ్య తృతీయస్థానాన్ని సాధించారు. క్రమం తప్పకుండా నిర్వహించే ఈ పోటీలను తిలకించేందుకు కోవూరు, విడవలూరు, కొడవలూరు, బుచ్చి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన జనంతో ఈ పోటీలు జరిగే ప్రదేశం కోలాహలంగా మారి, రోడ్లపై బారులు తీరిన జనంతో కిటకిటలాడింది.



నెల్లూరు ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరుగుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా అభ్యర్థుల సర్టిఫికేట్లు పరిశీలిస్తున్న అధికారులు.

# ఎన్టీఆర్‌ను కీర్తించిన రామనారాయణ



నంది నాటకోత్సవాల ప్రారంభోత్సవ సభలో సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న సమాచార మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నంది నాటకోత్సవాలకు నెల్లూరు వేదిక అయింది. కస్తూరిబా కళాక్షేత్రంలో జనవరి 18వ తేదిన సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా ఇవి ప్రారంభమయ్యాయి. 18వ తేదీనే విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీరామారావు వర్ధంతి కావడం విశేషం. మంత్రి రామనారాయణ తన ప్రసంగంలో రామారావు గురించి పేర్కొనడం మరింత విశేషం. అయితే ఆయన్ను మాజీ ముఖ్యమంత్రి అని అనకుండా గొప్ప నటుడు, కళాకారుడు ఎన్టీఆర్ అని సంభోదించారు. నంది బహుమతులతోపాటు ఎన్టీఆర్ స్మారక అవార్డును అందజేస్తామని, గత ప్రభుత్వాలు దీనికోసం 50వేలు ఇస్తుండగా ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి దీనిని లక్ష రూపాయలు చేశారని చెప్పుకొన్నారు. వక్తల మాటలకు పెద్దగా స్పందించని ప్రేక్షకులు మంత్రి తన ప్రసంగంలో ఎన్టీరామారావు పేరు పలికినప్పుడల్లా చప్పట్లతో మారు మ్రోగించారు. దీన్నిచూసిన నాటకాలకు విచ్చేసిన నటులు సంతోషం వ్యక్తం చేశారు. కళాకారులకు నిజమైన గౌరవం ఇచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని చర్చించుకొన్నారు.

**నంది నాటకోత్సవాల ప్రారంభ సభలో చిత్రం**



# ఆర్టీసి బస్టాండ్‌లో అన్నీ రెట్టింపు ధరలే!

నెల్లూరు ఆర్టీసి రీజియన్ పరిధిలోని బస్టాండుల్లోని షాపుల్లో ఏ వస్తువు కొనాలన్నా అదనపు రేట్లు చెల్లించక తప్పడం లేదు. ప్రయాణ హడావుడిలో వుండే ప్రయాణీకులను బస్టాండుల్లో షాపులు నడిపేవారు ఒక పథకం ప్రకారం దోచుకొంటున్నారు. ఈ షాపుల నిర్వాహకులు తాము చేస్తున్న దోపిడీలో ఆర్టీసి అధికారులకు వాటా ఇస్తుండంతో ఈ విషయాలన్నీ తమకు తెలిసినా వారు తెలియనట్లే వుంటున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఆర్టీసి బస్టాండులో సిగరెట్ అమ్మకాలు చేయకూడదు. నెల్లూరు మెయిన్ బస్టాండ్‌లోనే నెలకు మూడు లక్షల రూపాయల విలువైన అమ్మకాలు జరుగుతున్నాయి. మామూలుగా వస్తువు మార్కెట్‌లో దొరికే ధరకు బస్టాండ్‌లో దొరికే ధరకు భారీగా తేడా వుంటుంది. ఒక్క సిగరెట్ ధరలోనే 75 పైసలు తేడా వుంటుంది.

**సిగరెట్, బిస్కెట్, కూల్‌డ్రింక్, టిఫిన్, భోజనం ఏదైనా అంతే...**

బిస్కెట్ ప్యాకెట్ బయట ఐదు రూపాయలకు దొరికేది ఇక్కడ ఎనిమిది రూపాయలకు విక్రయిస్తున్నారు. కూల్‌డ్రింక్ ధరల్లోనూ చాలా వ్యత్యాసం వుంది. విజయ మజ్జిగ ప్యాకెట్ సైతం ఐదు రూపాయలకు విక్రయిస్తున్నారు. హోటల్‌లో కాఫీ, టీతోపాటు టిఫిన్లకు రెట్టింపు ధరలు వసూలు చేస్తున్నారు. నాసిరకం భోజనానికి 35 రూపాయలు తీసుకొంటున్నారు. బస్టాండ్ ప్రాంగణాల్లోని టెలిఫోన్ బూత్‌లలో నుంచి ఫోన్ చేస్తే బిల్లులు రావు. ఒక నిమిషం వున్న కాల్ రేట్లకు 30 సెకన్లకే కట్ అయ్యే విధంగా మీటరులో మార్పుచేసి వుండడం ఇక్కడ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. రోడ్డు రవాణా సంస్థ యాజమాన్యాన నడిచే బస్టాండుల్లోని షాపుల్లో ఈ రకమైన దోపిడీ దారుణం. దీన్ని అరికట్టను ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సి వుంది.



కలెక్టరేట్‌లో ప్రజలనుండి అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ రాజేంద్రప్రసాద్.

# పేరుకే ప్రజావిజ్ఞప్తుల దినం!

## పరిష్కారం కాని సమస్యలు బోలెడు

కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావిజ్ఞప్తుల దినం నామ్‌కే వాస్తే అయ్యింది. ప్రజావిజ్ఞప్తుల దినంలో కలెక్టర్ చేతికి అర్జీ ఇస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఆశతో సీతారాంపురం, తడ, తెట్టు, ఊటుకూరు లాంటి సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు కలెక్టరేట్‌కు వస్తున్నారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు తమవంతు వచ్చేవరకు వేచి చూస్తున్నారు. అర్జీలైతే తీసుకొంటున్నారు కానీ పరిష్కారాలు మాత్రం దొరకడం లేదు. పాత కలెక్టర్లు రాజశేఖర్, రవిచంద్రలు ప్రజావిజ్ఞప్తుల దినానికి జిల్లాలోని అన్ని శాఖల అధికారులను పిలిపించేవారు. అర్జీదారుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేయను ప్రయత్నించేవారు. ప్రస్తుతం ప్రజావిజ్ఞప్తుల దినానికి అన్ని శాఖల అధికారులు రావడం లేదు. కలెక్టర్ అర్జీలపై వివిధ శాఖలకు ఎండార్స్ చేసినా ఫలితముండడంలేదని అర్జీదారులు వాపోతున్నారు. రేషన్‌కార్డులు, పక్కాగృహాల మంజూరు, పెన్షన్లు, ఇళ్లస్థలాల కేటాయింపులు వంటి చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోవడంలేదు. ప్రస్తుత కలెక్టర్ రాంగోపాల్ విదేశీ పర్యటనలో వుండడంతో రెండు వారాలుగా జాయింట్ కలెక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రజావిజ్ఞప్తుల దినాన్ని సరిగ్గా నిర్వహించలేకున్నారు. పాత తరహాలోనే సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులందరినీ ఓ చోట చేర్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కృషి చేయాల్సివుంది.




ఏ దేశ మేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

**పాఠకులకు ప్రత్యేక కానుక**

ఎనభైఏళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో ప్రత్యేక కానుకగా "సెల్లో" హాట్ పాట్ అందిస్తున్నాము.
1-12-2008 నుండి 31-3-2009 మధ్య కాలంలో చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

**సంవత్సర చందా రూ.200/-** **జీవిత చందా రూ.1000/-**

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

**జమీన్‌రైతు**

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

